ధించినాడు. ఆమె లేని తన బ్రతుకు మిధ్య అనుకున్నాడు. ఇంక ఆమె
డా అటులవే అనుకోవాలి; అందులో సందేహానికి తావులేదు. మతాలు
స్త్రీలు జీవితాన్ని ప్రసాదిస్తాయి. జీవితాన్ని సారవంతం చేస్తాయి.

పండుగ వేడుకలతో, శోభనపు ముచ్చట్లతో విస్తరాకులో పిండివంటల ఆ వారందినాలూ గడిచిపోయినాయి. ఆ నాటి వేకువజామున తన కూతుర్ని డి వెంట నెమిలికోనకు సాగనంపుతూ ఆమె నొసట బొట్టు పెట్టి, బాలా కి తల్లి కనుల నీళ్ళు పెట్టుకొనింది. 'కూతురా! నీ మామ వున్నవాడో, వాడో! ఏమైనా లేదని మాత్రం ఏనాడూ అనుకోవద్దు! వాడి మనసు నీ ది. ఆడదానికి అదే భాగ్యం!....సారెలేకుండా మొగుడి యింటికి పోతూ న్ననని చిన్నబోవద్దు. మనసున్న కాపురం, మచ్చలేని బతుకు—ఇవే ది మగవాడికిచ్చే ఘనమైన కట్నాలు!'

*　　　*　　　*

కనులు మూసుకొన్న బాలామణి ముఖం ఎర్రబడింది. గొంతు వీణ వలె ప్రకంపించింది.

'జంగముదేవరే జగమునేత!
జంగముదేవరే సర్వేశ్వరుడు!'

అనురాగం మిన్నేరువలె పొరలి పారుతూ, మనసులను ఊపివేస్తూ ఆ గౌరీశంకర శిఖరంమీద కొలువైన శివపార్వతులవలె లోకమే మరిచి యినారు బాలామణి సుందరులు.

అదే సమయంలో పింగారపాళెం నుండి సైకిలు మీద వొస్తూ వున్నాడు డుగుల అబ్బాయి నాయుడు. వంకదాటి, మిట్ట ఎక్కుతూ వుంటే పడిన జామపండు వలె బాలామణి అతని కనులబడింది. గుచ్చుకున్న ంవలె ఆ చూపు ఆమె మీద అటులనే నిలిచిపోయింది. అబ్బాయి ుడు దోవ చూసుకోకనే ఇరవై బారల దూరం సైకిలు తొక్కినాడు. లు చక్రాలు జామచెట్టు దగ్గర గతుకుల్లో తగులుకొని జర్రుమన్నాయి.

•రి, సైకిలు తోసుకుంటూ అబ్బాయినాయుడు నడుస్తూ వున్నారు. గుచ్చు
ున్న బాణాలవలె అబ్బాయినాయుడు చూపులు బండిలోనే వున్నాయి.

*  *  *

మూడంకణాల పూరిల్లు. ఆ యింట్లో సుందరాచారి పోగుజేసి పెట్టిం
ల్లా రెండు కొత్త చాపలు, రెండు దిండ్లు, రెండు కొత్త కడవలు, అయి
•దు కొత్త కుండలు, ఒక మోపు కట్టెలు, వంటకు కావలసిన కొన్ని సరం
•మాలు. పోగానే-బాలామణి ఇల్లు ఊడ్చింది. వెంట తెచ్చిన వెంకటేశ్వరుడి
టాన్ని గోడకు తగిలించి, దండం పెట్టుకొనింది. నడివీధిలో వున్న చేద
•విలో నుండి కడవతో నీళ్ళు తెచ్చుకొనింది, పొయ్యి ముట్టించి, ఎసరు
ట్టి. వంటపనిలో మునిగిపోయింది. ఈ లోపల-అబ్బాయినాయుడు కొట్టించి
ంపిన ఈతాకులతో పెరడు కట్టించినాడు సుందరాచారి.

ఆ సాయంత్రం ప్రొద్దు గ్రుంకుతూ వుండగా-సుందరాచారి యింటి
•చ్చినాడు గురప్ప. సుందరాచారి, అబ్బాయినాయుడు యిద్దరూ చాపమీద
గూర్చొని కాఫీ తాగుతూ వున్నారు. పశువులతో గలిసి పులి కసవు మేస్తూ
ంది. 'ఎప్పుడూ రాదే-ఈ దొంగనాయాలిక్కడికెందు కొచ్చినట్టు?' అను
న్నాడు గురప్ప.

గురప్ప తొమ్మిదో తరగతివరకు చదువుకొని, మూడేండ్ల కిందట
•ళ్ళ నాయన కాలమై పోగా. పొలం పనులు చూసుకునే దిక్కులేక బడి
గానుకున్నాడు. ఇంతవరకు నెమిలికోనకు వచ్చి పనిచేసిన టీచర్లందరిలోకి
ుందరాచారే అతనికి దగ్గరివాడైనాడు. సుందరాచారి మంచివాడు. బడిగోడల
:ది మంచి మాటల్ని బాగా ఒంట బట్టించుకున్నవాడు.

గురప్పకు అబ్బాయినాయుడంటే - మనసు మారుమూలల్లో చెప్ప
నంత అసహ్యం. వాడిలో మంచిలేదు. దయాదాక్షిణ్యాలు లేవు. నీతి,
్యాయం లేని రాజోద్యోగి మనస్తత్వం వాడిది. తప్పులు, దోషాలూ నెమిలి
ముళ్లలవలె వాడి బతుకంతటా నిండిపోయినాయి.

న్న ఒక పిల్లవాన్ని పిలిచి 'ఒరేః పోయి, పరదేశి వుంటే ఇక్కడికి
మ్మని చెప్పు. నేను రమ్మంటూ వున్నానని చెప్పుః' అన్నాడు.

పరదేశిని అందరూ ఆడంగివాడని అంటారు. అతనికి హద్దులూ,
ద్దాలూ లేవు. అందరివలెనే తింటాడు. అందరి వలెనే నిద్రపోతాడు.
యితే పనీపాటూ ఏమీ చేయడు. అతను చిన్న చిన్న రోగాలకు మందు
స్తాడు. మంత్రాలు వేస్తాడు. స్త్రీ వశీకరణం నాకు తెలుసునంటాడు. అయితే
ప్పనంటాడు. అతని బతుకు యిటులనే గడిచిపోతూవుంది.

పరదేశి వొచ్చినాడు. బాలామణి చేయి పట్టుకొని, నాడి పరీక్షించి
డు. 'ఆ(. ఏముంది? ఎండలో నడిచి వొచ్చింది కదా?....పైత్యం
ంది. ఆ పైన దిష్టి గూడా బాగా తగిలింది. ఒకటే మంత్రానికి అంతా
రిపోతుందిలేః' అన్నాడు. పారువేటలో పొట్టేలును కాల్చేంత ఏకాగ్ర
త్తంతో వేపాకుతో మంత్రించినాడు. 'చీకటైపోయింది. నేనువస్తాను
ందరాచారీ ః - జాగర్తః....పద పరదేశిః' అన్నాడు అబ్బాయినాయుడు.
రూ వెళ్లిపోయినారు.

ఊరంతా నిద్రకుపక్రమించిన వేళ—సుందరాచారి బాలామణి నుదురు
క చేతితో నిమురుతూ 'ఇప్పుడెట్లుంది బాలామణీ ?' అని అడిగినాడు.

'బాగుంది మామా.'

'మంత్రం పని జేసిందా ?'

'కాదుః నీ చేతి చలవేః'

* * *

సుందరాచారితో అబ్బాయినాయుడి స్నేహం సాయంకాలపు నీడవలె
గబా పెరిగిపోయింది. కనీసం రోజుకొక సారైనా ఇంటికి వొచ్చి పోతూ
న్నాడు అబ్బాయినాయుడు. 'సుందరాచారి లేడూ?' అని బాలామణి నడిగి,
వెనుకనే బడి దగ్గరికి పోతూ వున్నాడు.

రిపబ్లిక్ దినోత్సవం నాడు సుందరాచారి ప్రెసిడెంటు అబ్బాయి
యుడి చేతనే జండా ఎగురవేయించినాడు; అబ్బాయి నాయుడు పిల్లల నుద్దే

'డబ్బు చాలదనేనా సుందరాచారీ? వెధవడబ్బు! అవసరానికి పనికి ాకపోతే ఈ డబ్బుదేనికి?....ఇయ్యవయ్యా ఆ అండా!' అంటూ నూరు ూపాయలనోటు ఒకటి తీసి సుందరాచారి చేతితో పెట్టినాడు అబ్బాయి ాయుడు.

'వొద్దు నాయుడూ! ఇప్పుడే కొనుక్కోవాలని ఏముంది?' అంటూ ుందరాచారి ఆ నోటు తిరిగి ఈయబోయినాడు.

'ఇదో, నాకు కోప మొస్తుంది.'

సుందరచారి కాదనలేకపోయినాడు.

'మంచిబిందె కూడా ఒకటి తీసుకోండి సార్! అయ్యవారమ్మ సంతోష ుడుతుంది' అన్నాడు పరదేశి.

నూరు రూపాయలుపెట్టి అండా, బిందె కొనుక్కొని బయటకు ొచ్చినారు ముగ్గురూ. జేబులోవున్న ముప్పయ్యీ తీసి అబ్బాయినాయుడి కీయ ోయినాడు సుందరాచారి.

'ఫరవాలేదు పెట్టుకోవయ్యా స్వామీ! నీ దగ్గర ఎక్కడికి పోతుంది? ా కిప్పుడు అవసరంలేదు!' అన్నాడు అబ్బాయి నాయుడు.

ఊరిచివర వడ్లమిల్లు దగ్గరికొచ్చినారు. వడ్లు దంపించుకొని ఎవరిదో ండ్లబండి నెమిలికోనకు పోతూవుంటే—అండా, బిందె బండిలోపెట్టి ుందరాచారి యింటిలో యిమ్మన్నారు. హోటలులో టిఫినుతిని, కాఫీత్రాగి, ొకటి పదేసరికి నెమిలికోన చేరుకున్నారు.

సుందరాచారి యింటికిరాగానే 'ఎంతయింది మామా వీటికి?' అని అడిగింది బాలామణి.

'నూరు?'

'ఎక్కడివి?'

'నాయుడిచ్చినాడు.'

'ఎందుకు కొంటివి మామా యివి? బుద్ధి లేనిదాన్ని....సరసంగా వుంటే తెమ్మంటివి గనీ, అప్పుజెయ్యమంటినా?'

డపదాటి వెళ్లి పోయినాడు. బాలామణి తలుపు గడియవేసి. భోరుమవి ద్చింది. ఆ రాత్రంతా ఆమెకు కంటి మీద కునుకులేదు.

'బాలమ్మా! నీ ఓటెవరికీ?'

'నీ పవిత్రమైన ఓటు ఎవరికి?'

'అన్నిటికంటే పవిత్రమైనదా ఓటు! అయితే—ఈ దేశంలో పుట్టిన ఁడదానికి మానమే ఆ ఓటుకంటే పవిత్రమైనది. అన్నలారా! ఆడదావి ఁనానికి కంచుకోట గట్టే మానసంరక్షకుడు మీలో వున్నాడా? వుంటే ఁప్పండి!....వాడికే నా పవిత్రమైన ఓటు!'

*　　　*　　　*

ఎన్నికల్లో ఎవరు గెలిస్తేనేమి, మనిషి మాత్రం మారలేదు. అబ్బాయి ాయుడి మనసూ మారలేదు. నెమిలికోనలో—ఎన్నికలు తెచ్చిన మార్పు ఒక్కటే! సుందరాచారితో అబ్బాయినాయుడి సహవాసం ఎంత తొందరగా పెరిగి పెద్దదైందో, మరలా అంత తొందరగానే తరిగి చిన్నదైంది. అతను సుందరాచారి యింటికొచ్చే అలవాటే మానుకున్నాడు. దూరదూరంగా వుండి పోతూ వున్నాడు. అతని మాటలలో వెనుకటి ప్రేమాదరాలు మాయమై, మునుపటి అమర్యాద, అవహేళన విశ్వరూపం ధరించినాయి. అయినా సుందరాచారి మాత్రం 'దొరల చిత్తం మాకుల నీడ!' అనుకొని, తనపని తాను చేసుకొనిపోతూ—వున్నాడు.

నెత్తిమీద కత్తికోతకు ఏదో సాకు చెప్పుకొనింది బాలామణి. అబ్బాయి నాయుడి ఆగడాన్ని గురించి ఆమె మగడికి చెప్పుకోలేదు. అతనికి చెప్పి పరిస్థితులు ఇంకా ముదరబెట్టుకునేందుకు ఆమె భయపడింది. ఏదైనా ఇంకొక వూరికి బదిలీ చేయించుకోమని అతని చెవిలో ఇల్లుగట్టుకొని పోరుబెట్ట సాగింది. సుందరాచారి సరేనని బదిలీ కోసరం అప్లికేషను రాసి పడేసినాడు.

బాలామణికి బతుకు దినగండం నూరేండ్లాయుసుగా వుంది. అబ్బాయి నాయుడే పరదేశి రూపంలో వొచ్చి ఆమెను బాధిస్తూ వున్నాడు. బాలామణి

